నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 7 జనవరి 2025 పేజీలు 8



సోమవారం ఢిల్లోలోని పార్లమెంట్ భవన్‌లో కమిటీ హాల్‌లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ కార్పొరేషన్ (ఎన్‌బిసిసి), హౌసింగ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు

# పోలీస్ వలయంలో కలెక్టరేట్



ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా కదం తొక్కిన మాదిగలు

వ్యతిరేకిస్తూ మాల సంఘాలు నిరసన బాట

ప్రకాశం భవనం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకి 355 వినతులు

ఎస్సీ ఉప కులాల వారీగా ఆర్థిక స్థితిగతులపై కచ్చితమైన సమగ్ర వివరాలు అందించాలి

ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

ఎస్సి ఉప కులాల వారిగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సి ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను కోరారు. ప్రకాశం జిల్లా పర్యటలో భాగంగా ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారిగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లాలోని ఎస్సీ ప్రజల గణాంకాలను ఏకసభ్య కమీషన్ ఛైర్మన్‌కు వివరిస్తూ, పూర్వపు ప్రకాశం జిల్లాలో మొత్తం 56 మండలాలు ఉన్నాయని, అందులో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 38 మండలాలు, బాపట్ల జిల్లాలో 13 మండలాలు, నెల్లూరు జిల్లాలో 5 మండలాలు ఉన్నాయని వివరించారు. 2011 జనాభా గణన ఆధారంగా పూర్వపు ప్రకాశం జిల్లాలో జనాభా మొత్తం 33,97,448 కాగా, అందులో ఎస్సీ జనాభా మొత్తం 7,87,861 ఉన్నారని వివరించారు. అందులో పురుషులు 3,97,242 స్త్రీలు 3,90,619 ఉన్నారు. ఎస్సీ అక్షరాస్యత జనాభా మొత్తం 4,10,946 కాగా, అందులో **మిగతా 3లో**





**సాయంత్రం ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డు ఐటీఐ కాలేజీ ఆవరణలో ఈనెల 9, 10, 11వ తేదీల్లో జరుగునున్న ఇస్తిమా కార్యక్రమం ఏర్పాట్లును పరిశీలించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్**

# పీఎం సూర్యఘర్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం

పైలట్ ప్రాజెక్ట్‌గా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం

పీఎం సూర్యఘర్‌తో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం

త్వరలోనే కొండపి నియోజకవర్గంలో మరో సోలార్ గ్రామం

పేదలకు లబ్ధి జరిగే సూర్యఘర్ పథకాన్నీ వెనక్కి పంపిన జగన్ సర్కార్

విద్యుత్ ఛార్జీలు తగ్గించే అవకాశం ఉన్నా...ప్రజల రక్తం తాగిన వైసీపీ

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం నియోజకవర్గం కేరాఫ్ అడ్రెస్‌గా నిలువనుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం పూర్తిస్థాయి సోలరైజేషన్ కు శంఖుస్థాపన చేశారు. దీనిపై ట్విట్టర్ వేదికగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. కుప్పంలో 53,314 వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయన్నారు. సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఒక నియోజకవర్గంలో భారీ ఎత్తున గృహ విద్యుత్ కనెక్షన్లను **మిగతా 3లో**





**పేదల కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలి**

8 లో...

# ‘పల్లె పండుగ’లో పనులను త్వరగా పూర్తి చేయాలి

శిక్షణలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ అధికారులకు ఆదేశం

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** పల్లె పండుగలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ వి.ఆర్ కృష్ణతేజ అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లాలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న అందరూ క్షేత్ర సహాయకులకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ వి.ఆర్ కృష్ణ తేజ, మైలవరపు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, **మిగతా 8లో**



## టూబెక్టమి పేషెంట్ కి సూచెర్స్ డ్రెస్సింగ్



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లురు మం డలం కొల్లూరు పి.హెచ్.సి పరిధిలోని నిర్వహిస్తున్న 104 సేవలు సద్వినియో గం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య తెలిపారు సోమవారం కొల్లూరు లో104 వైద్య శిబిరం నిర్వపించారు. ఈ శిబిరంలో బీపీ , షుగర్, గర్భి ణీ స్త్రీలకు హెచ్ బి,ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, పలు పరీక్షలు నిర్వహించారు.

## పెన్షన్ పంపిణీ పారదర్శకంగా ఉండాలి : మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాల ప్రకారం మునిసిపల్ కమిషనర్ జి.రఘు నాథరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. హౌస్ హెూల్డ్ జియో టాకింగ్ సర్వే, ఎన్టీఆర్ భద్రతా భరో సా పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై సిబ్బందితో కమి షనర్ మాట్లాడారు. పింఛన్ల పంపిణీ లో ఎందుకు అలస త్వం వహిస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. పింఛన్ల పం పిణీలో పారదర్శకంగా వ్యవహరిం చాలని హెచ్చరిం చారు.

## దేశంలోనే యోగాకు ప్రత్యేక స్థానముంది



నగరం, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనలో దేశంలో యోగాకు ఓ ప్రత్యేక స్థానముందని, యోగా సాధన చేసిన వారంతా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా ఉంటారని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. సోమవారం కళాశాలలో సోమనాథ క్షేత్రం మనో యోగ సాధన వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ నెల ఒకటవ తేదీ నుంచి కళాశాల ఆడిటో రియంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగ శిక్షకులుగా నాగేశ్వరరెడ్డి, డాక్టర్ రత్నపాప బృందం వారు నిర్వహించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే రైతులకు ఉపయోగం



నగరం, మేజర్‌న్యూస్ : మండలంలో ఎక్కడా భూ వివాదాలకు తావులేకుండా ఉండేందుకు భూముల రీసర్వే ఎంతో ఉపయోగపడుతుందని మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరిపూడిలో రీ సర్వే పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ, మండల సర్వేయరు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్సు ఎగ్జిబిషన్ కు సుధారాణి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో ఈనెల 3 వ తేదీన జిల్లా సైన్సు ఫెయిర్ లో ఎగ్జిబిషన్ లో ప్రథమ బహుమతిని సాధించామని గణపవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నూతలపాటి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన సైన్సు టీచర్ సుధారాణి ని ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# ముగ్గుల పోటీలు ప్రారంభించిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: పోటీలు సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతూ ప్రజల్లో చైతన్యాన్ని తెస్తాయిని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రముఖ దినపత్రిక మీడియా సంస్థల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. స్థానిక సమీకృత గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం వద్ద ఉన్న ఆంధ్రరత్న మార్గ రోడ్డుపై ఏర్పాటు చేసిన ముత్యాల ముగ్గుల పోటీ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో రాగా వారికి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగవల్లుల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావడం చాలా సంతోషదాయకమన్నారు. మహిళా మూర్తులు సృజనాత్మకతకు మారుపేరన్నారు. రంగ వల్లుల పోటీల్లో మీ సృజనాత్మకతను ప్రదర్శించి విజేతలు కావాలన్నారు. మహిళలు అమూల్యమైన సమయాన్ని వెచ్చించి చురుగ్గా పాల్గొనడంపై అభినందనలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న మహిళలంతా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలుగా నిలవాలన్నారు. పోటీల్లో పాల్గొన్న పురపాలక సంఘం పాఠశాల,



బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినీలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా దినపత్రిక వ్యవహరించాలన్నారు. సామాజిక బాధ్యతతో యాజమాన్యం వార్తలు ప్రచురించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రజలతో మమేకమై ఇటువంటి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలలోని జిల్లాలతో కలిపి సుమారుగా 81 కేంద్రాలలో నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.ఉమ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, దినపత్రిక జిల్లా బ్యూరో నవీన్, బిజే డబ్ల్యు ఏ అధ్యక్షులు ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగినది. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా కష్టపడి చదివి లక్ష్యం సాధించాలని పేర్కొన్నారు. బాబురావు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఒకరికొకరు పరస్పర సహకారం, స్నేహ భావంతో మెలగాలని పేర్కొన్నారు. రోటరీ సంస్థ గతంలో కూడా తమ పాఠశాలకు సహాయం చేశారని, ఇపుడు మోడల్ పేపర్ బుక్స్ ఇచ్చినందుకు ప్రిన్సిపాల్ పురుషోత్తం రోటరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, తాళ్లూరి బాబురావు, ప్రిన్సిపాల్ పురుషోత్తం, ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ 70 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం: తూనుగుంట్ల

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కోటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆరు నెలల కాల వ్యవధిలో భట్టిప్రోలు లో ఎమ్మెల్యే ఆనందబాబు సహాయ సహకారాలతో రూ 70 లక్షల నిధులతో పలు సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు సువ్వా బాబురావు అధ్యక్షతన స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో ఎమ్మెల్యే ఆనందబాబు సహకారంతో నూతనంగా వితలేశ్వర స్వామి కాలనీలో రూ 40 లక్షలతో సిసి రోడ్డు,అద్దెపల్లి



దళితవాడలో రూ 10 లక్షలతో సిసి రోడ్డు, బట్టిప్రోలు ఎస్సీ కాలనీలో రూ 10 లక్షలతో సిసి రోడ్డు,వివిధ ప్రదేశాలలో పంచాయతీ నిధులు రూ 10 లక్షలతో పలు సిసి రోడ్లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా ఉండి,మన ప్రభుత్వము ఏర్పడిన తరువాత తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగ అవకాశములను ఎమ్మెల్యే ఆనందబాబు సహకారంతో ఏర్పాటు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,27,622

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,27,622 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్ల విక్రయం ద్వారా రూ.34,900లు, లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.18,610లు, శాశ్వత అన్నదాన పథకానికి రూ.18,480లు, దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి రూ.50,116లు వచ్చినట్లు ఇఓ తెలిపారు. మహాప్రాకారం నిర్మాణానికి ప్రకాశం జిల్లా పొదిలి విశ్వనాథపురం వాస్తవ్యులు యడవల్లి



రమేష్ బాబు, విజయలక్ష్మి దంపతులు కుమార్తెలు వైష్ణవి, లిఖితలు రూ.50,116లు ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ నరసింహబాబు తెలిపారు.

# యువత మేలుకో సమాజాన్ని మేలుకొలుపు: సీఐ అహ్మద్ జానీ

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏది ఉండదని సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల నివారణకు నడుం కట్టి పక్క వాళ్లకు వీటి పట్ల అవగాహన కల్పించాలని కోరారు బాపట్ల పట్టణ సీఐ ఆర్ అహ్మద్ జానీ. బాపట్ల పట్టణం కర్లపాలెం రోడ్ ల గల ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు డీఎస్పీ జి రామాంజనేయులు ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ సినిమాల్లో మాదిరిగా నిజజీవితంలో కూడా వాహనాలు నడపాలి అనుకుంటే. నడిపే కాసేపు సరదాగా ఉన్నా కానీ. అదే సమయంలో ఏమాత్రం అదుపు



తప్పి కిందపడిన, మరుక్షణమే వారి ప్రాణాలు గాల్లో కలిసిపోయే వేగంతో వాహనాలు నడుపుతున్నారు. జరగరాని ప్రమాదం జరిగిన ఎడల ఆ కుటుంబంలో కోల్పోయిన వ్యక్తిని మనం మరలా తీసుకురాలేము కాబట్టి. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ అధిక వేగాన్ని తగ్గించి హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన అన్నారు.

## కూచనపూడి గుర్రం జాషువా విగ్రహ కమిటీ



రేపల్లే, మేజర్‌న్యూస్: కూచంపూడి గ్రామంలో గుర్రం జాషువా విగ్రహ కమిటీని ఏర్పాటు చేసామని అధ్యక్షులు ఆలూరు నారాయణ సోమవారం తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా డొక్కా మాణిక్య వరప్రసాద్ (టిడిపి),చావలి బాలస్వామి (డిఐజి) ప్రధాన కార్యదర్శి కర్ర పీటర్ జాన్, ఉపాధ్యక్షులు గా బేత పూడి రామారావు, నల్లపాటి ఎల్లయ్య, (టిడిపి), కోన శ్రీనివాసరావు( సర్పంచ్), ప్రధాన కార్యదర్శులు గా గురుందపల్లి రామారావు, చింతల చలపతి, మోర్ల మునీశ్వరరావు . ట్రెజరర్ గా స్వామి నారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు గా చెరుకూరి లక్ష్మణరావు, దున్న అశోక్, కోన కన్నయ్య, జున్ను కోటి నాని, దున్న సంగీతరావు, మట్లపూడి రమేష్ బాబు, కోన రంజిత్ కుమార్, దున్న ఏసుబాబు లను ఎన్నుకునట్లు నారాయణ తెలిపారు.

## గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఎన్నిక



రేపల్లే, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా యూనిట్ గవర్నమెంట్ కాలేజీ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రెసిడెంట్ గా డా.కే. భాస్కరరావు, (ఎకనామిక్స్ లెక్చరర్) రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెక్రటరీ గా డా.వి.ప్రసాద్ (ఫిజిక్స్ లెక్చరర్) అద్దంకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ట్రెజరర్ గా ఎన్.అంకమ్మ( జువాలజీ లెక్చరర్) చీరాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గా డా.ఎస్.కే.అబ్దుల్ కలాం (కామర్స్ లెక్చరర్) బాపట్ల మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి గుంటూరు మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ లెక్చరర్ డాక్టర్.బి. సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ఐఏఎల్ నూతన డైరీ ఆవిష్కరణ



రేపల్లే, మేజర్‌న్యూస్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లా ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర డైరీని సీనీయర్ న్యాయవాది దారం సాంబశివరావు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఎల్ నాయకులు పి. నాగాంజనేయులు మాట్లాడుతూ ఈ డైరీ న్యాయవాదులకు ఎంతో తొడ్పడుతుందన్నారు. విలువైన సమాచారాన్ని డైరీలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు దారం సాంబశివరావు, ఒడుగు రాంబాబు, న్యాయవాదులు రబ్బానీ, పి. భూషణం, మోర్ల కృష్ణారావు, ఉప్పాల శ్రీనివాసరావు, కె. ప్రసాద్, సూరిబాబు, రామారావు, ఆర్. ప్రతాప్, రమేష్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మత్స్య సహా సమృద్ధి పథకం ద్వారా రాయితీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం బోటు ఇంజను వలలు మత్స్య శాఖ ద్వారా పంపిణీ చేయబడతాయని, యూ నిట్ విలువ ఐదు లక్షలు ఉంటుందని 40 % రాయితీ ఉంటుందని 60% కట్టవలసి ఉంటుందని ప్రధాన మంత్రి మత్స్య సహా సమృద్ధి పథకం ద్వారా ఆక్వా రైతులు ఎన్ ఎఫ్ డి బి పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకు న్న యడల ఆక్వా కల్చర్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేసిన వారికి ఇన్సూరెన్స్ 40% 25,000 హెక్టార్ కు పరిమితి మించకుండా మంజూరు చేయబడునని ఒక ఆక్వా రైతు 4 హెక్టార్ లు వరకు వన్ టైం ఇన్సెన్సేటివ్ అనగా లక్ష రూపాయలు అర్హత పొందవచ్చునని బాపట్ల జిల్లా మత్స్యశాఖ అధికారి బి. కృష్ణ కిషోర్ తెలిపారు.

## రేషన్ దుకాణం తనిఖీ చేసిన డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండలం చందోలు శివారు నదిముల్లాయపాలెం గ్రామంలోని 9వ నెంబర్ రేషన్ దుకాణాన్ని బాపట్ల సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో బియ్యం 114 క్వింటాల్, పంచదార 198 ప్యాకెట్లు, కందిపప్పు 147 ప్యాకెట్లు తరుగుదల వున్నట్లు గుర్తించినట్లు సివిల్స్డిటి ఫణి కుమార్ తెలిపారు ఈ మేరకు 6 ఏ కేసు నమోదు చేసినట్లు వివరించారు.

# 13 శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: మత్స్య సంపద, ఆక్వా రంగం ద్వారా జిల్లా వార్షికాదాయం 12 శాతం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విజన్ బాపట్ల-2,047 అమలు ప్రణాళికపై 12 శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. కోస్తా తీర ప్రాంతంలో మత్స్య సంపదకు విస్తారమైన వనరులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మత్స్యకారులు అందిపుచ్చుకునేలా చూడాలన్నారు. ప్రతి మత్స్యకారుడికి, ఆక్వా రైతులకు తప్పనిసరిగా బీమా వర్తింప చేయాలన్నారు. నిజాంపట్నం ఓడరేవు విస్తరణ పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. చీరాల వాడరేవు నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ప్రతిపాదనలు త్వరగా పంపాలన్నారు. 289 ఫిషింగ్ టూల్స్ జిల్లాకు మంజూరు కాగా, 15 మంది మత్స్యకా రులకు పంపిణీ జరిగాయని, మిగిలినవి మత్స్యకారు లకు అందించాలన్నారు. 10,050 మత్స్యకారులకు వేట నిషేధిత సమయంలో పరిహారం అందించడానికి శరవేగంగా సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం 35,380 ఎకరాలలో 32,092 రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తున్నారన్నారు. వారికి మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఆన్లైన్ లో పోర్టల్ అందుబాటులోకి తీసుకురావాల న్నారు. సాధారణ వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసా యం విస్తరణ మరింత పెరగాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పంటల సాగులో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. కౌలు రైతులం దరికీ సిసిఆర్సి కార్డులు జారీచేసి రుణ సదుపాయం కల్పిం చాలన్నారు. 6,03,300 మెట్రిక్ టన్నుల పాలు ప్రతి ఏటా ఉత్పత్తి జరుగుతుండగా మరింత పెరగడానికి ప్రణాళికలు రూపొందించి లక్ష్యాలు చేరుకోవాలన్నారు. 775 గోకులాల నిర్మాణ లక్ష్యం లో 211 మాత్రమే పూర్తి కావడం ఏమిటని ప్రశ్నించారు. అడిగేదెల విస్తరణకు అధికారులు సహకరించాల న్నారు.ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాం టి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగదు చెల్లింపులలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. యంత్రాల పరిశీలనపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. సహకార శాఖ ద్వారా నిర్మిస్తున్న గోదాములు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే నిర్మించినవి సొసైటీలకు అప్పగించగా, మిగిలినవి అప్పగించేలా చూడాలన్నారు. జన ఔషధ కేంద్రాలు నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. బీచ్ ల అభివృద్ధితో పర్యాటక ప్రాంతాలు మరింత ప్రాచుర్యం పొందుతాయని కలెక్టర్ అన్నారు. వాడరేవు నుంచి సూర్యలంక వరకు రహదారి నిర్మాణానికి ప్రతిపా దనలు సిద్ధం చేయాలన్నారు. మౌలిక వసతుల కల్పన తో పర్యాటక ప్రాంతం మరింతగా పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. పర్యాటకులకు సురక్షితమైన బీచ్ గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, దుస్తుల మార్చుకోవడానికి, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లాలోని 313 పరిశ్రమలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిబంధన మేరకు నడుస్తున్నాయా లేదా పరిశీలించా లన్నారు. ప్లాస్టిక్ ఉద్గారాల వాడకాలను తగ్గించడానికి యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. భవన నిర్మాణ రంగంలోని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు జారీచేయాలని కార్మిక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలు, అసంఘటిత రంగాలలో తనిఖీలు నిర్వహించి కార్మికులకు కనీస వేతనం అమలయ్యేలా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన చోట కేసులు నమోదు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలలో ఉత్తీర్ణత శాతం మరింత పెరగడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల మరమ్మతులు త్వరగా చేపట్టాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతి వారంలో వైద్య పరీక్షలు జరగాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆయా వర్గాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధిదారుల పంపిణీ చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో13 శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలలో స్పృజానాత్మక వెలికి తీసేందుకే ఈసిసిఈడే



దర్శి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రంలో పిల్లలలో దాగిఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఈ.సి.సి.ఈ డే దోహద పడుతుందని ఎస్.జ్యోతి అన్నారు. నగర పంచాయతీ రామాలయం గుడి అంగన్వాడి కేంద్రం శివాలయం సెంటర్‌లో సోమవారం పిల్లలకు ఈసిసిఈ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎస్.జ్యోతి మాట్లాడుతూ ప్రతి నెల 5వ తేదీ ఇయర్లీ చైల్డ్ కోర్స్ ఎడ్యుకేషన్ డే నిర్వహించబడునని జ్యోతి తెలిపారు. పిల్లలలో సృజనాత్మకత వెలికి తీసేందుకే ఈసిసీఈ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జ్యోతి పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు జ్యోతి పుస్తకాలలో ఉన్న బొమ్మలు చూపిస్తూ సంఖ్యా జ్ఞానం మరియు సృజనాత్మకత అంశాల కార్యక్రమాలు పిల్లల చేత ప్రద ర్శింప చేయటం జరిగింది. పిల్లలకు పుస్తకాలలో ఉన్న బొమ్మలు, ఆటలు, అంకెలతో కూడిన అభినయగే యాలు చెప్పించటం, మార్కెట్ వెళ్ళి కూరగాయలు కొంటున్నట్లుగా, అమ్ముతున్నట్లుగా చేయించడం, సృజ నాత్మకత కోసం తల్లి తండ్రులను అంగన్వాడీ కేంద్రానికి రప్పించి స్థానిక కథలు, ఆట-పాటలు చెప్పించడం వంటివి జ్యోతి పిల్లలకు, పిల్లలతో పాటు తల్లిదండ్రు లకు చూపించి పిల్లల చేత గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు రవణమ్మ, విజయమ్మ, పిల్లల తల్లిదండ్రులు రేవతి, మల్లిక,నారాయణస్వామి, రమేష్, సంధ్య సుల్తానా, నవీన తదితరులు పాల్గొన్నారు.

## దేవుని రాజ్య సువార్తను ప్రకటించాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మనుషులు కల్పించే పద్ధతులు దైవోపదేశములని కాకుండా దేవుని ఉపదేశములు బోధిస్తూ దేవుని రాజ్యసవార్తను ప్రకటించాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డిపి యేసయ్య అన్నారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రామచంద్ర కోట గ్రామంలో సువార్తికుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు యూనియన్ నాయ కులు తంగిరాల యాకోబు అధ్యక్షత వహిం చారు. యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షుడు చేదురి లక్ష్మయ్య మాట్లాడుతూ దేవుని రాజ్య సువార్తను ప్రకటించటంతో పాటు సువార్తికుల సంక్షే మం కూడా ప్రధానమని, యూనియన్ బలోపేతానికి కృషి చేద్దామ న్నారు . నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు బరిగెల దేవ య్య మాట్లాడుతూ సహోదరులు ఐక్యత కలిగి ఉం డుట మేలని, దైవ కార్యాన్ని ఐక్యమత్యంతో ముం దుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దర్శనం యోహాను, మాకం అబ్రహం, చేదురి పాల్, ఎలకపాటి ఇమ్మానియేల్, శాంతి వర్ధన్, గౌతమ్ చిన్న ఎల్లయ్య, సింగా ఆవుల య్య, సింగా వెంకటేశ్వర్లు, సింగా ఏసులు, మాన్ల వెంకటేశ్వర్లు( యోహాను), తంగిరాల సురేషు, పూర్ణక ంటి యాకోబు, సాత్విక్, కిన్నెర దేవదానం, పూర్ణకంటి జాషువా, పులుగుజ్జు ప్రభుదాసు, పోలయ్య, బాలయేసు, పలువురు సువార్తికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్‌కు దరఖాస్తులు చేసుకోవాలి




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ దెందుకూరి రామరాజు అధ్యక్షతన ఎంపీడీవో సత్యనారాయణ నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ కె.చంద్ర శేఖర రావు మాట్లాడుతూ అలకాపురం, అల్లూరు గ్రామాలకు 24 గం. లు 3 ఫేజ్ సప్లై ఇవ్వటానికి పనులు అన్నీ కంప్లీట్ అయ్యి బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ చేతుల మీద ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నది. బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు మండలం లోని పిట్టలవానిపాలెం, మంతెన వారి పాలెం, అలకాపురం, కోడూరు, పుచకుర్తివారి పాలెం గ్రామాల్లో 150 పైనే విరిగిన స్తంభాలు మార్చటం జరిగింది. భవనం వారి పాలెం, చోడిపాలెం, రెడ్డిపాలెం, పిట్టువారిపాలెం పలు గ్రామాల్లో కొత్త కరెంటు తీగలు లాగి కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ని ఏర్పాటు చేయటం జరిగింది. పి.ఎం సూర్యఘర్ కింద ప్రతి ఒక్కరూ సోలార్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. సోలార్ ప్లేట్స్ అమర్చికోవటానికి 3కిలోవాట్ లోడ్ కి సుమారు 2 లక్షలు అవుతుంది. ఇందులో 1 కిలోవాట్ లోడ్ కి రూ. 30,000/- , 2 కిలోవాట్ లోడ్ కి రూ. 60,000/-, 3 కిలోవాట్ లోడ్ ఆ పైన లోడ్ కి రూ. 78,000/- గవర్నమెంటు నుండి సబ్సిడీ ఇవ్వటం జరుగుతుంది. 10% డౌన్ పేమెంట్ తో ప్రతి గవర్నమెంటు బ్యాంక్ లో లోన్ సదుపాయం కూడా కలదు. మా స్టాఫ్ మేము అందరం మీ ఇంటికే వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తాము. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వాడుకొని అందరూ సోలార్ రిజిస్ట్రేషన్ చేసుకోవలనీ అన్నారు. తహసిల్దార్ మెహర్ కుమార్, ఏపిఎం సంతోష్ కుమార్, ఏపీవో సుభాషిని, అంగన్వాడి సూపర్వైజర్ రాధా, సర్పంచులు మంతెన గంగరాజు, శ్యామల, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలిస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నిజిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జనవరి 6న సోమవారం అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారుల కు భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల పై 37 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.జి.ఆర్.ఎస్ సెల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అశాస్త్రీయమైన వర్గీకరణ చెల్లదు : కుల గణన తక్షణమే చేపట్టాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై సామాజిక సర్వేను చేపట్టుటకు నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలోని ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్లో కలిసిన చీమకుర్తి మండల మాల సంఘాల జేఏసీ నాయకులు బండ్ల డేవిడ్ నాయకత్వంలో వర్గీకరణ అంశం చట్టబద్ధతలేనిదని ఇది చేపట్టటం కుదరదని కమిషన్ తో తేల్చి చెప్పేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా, జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ అయిన తమిమ్ అన్సారియా ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సర్వే కార్యక్రమంలో చీమకుర్తి మండలం నుంచి మండల మాల సంఘాల జేఏసీ కన్వీనర్ బండ్ల డేవిడ్ గారి నాయకత్వంలో పాల్గొని చట్టబద్ధతలేని వర్గీకరణ చల్లదని, అలాగే వాలంటరీ వ్యవస్థ లేదన్న ప్రభుత్వమే అదే వాలంటీర్లు చేపట్టిన జనాభా లెక్కలను ముందు పెట్టి చట్టబద్ధత చేసే ప్రయత్నం మానుకోవాలని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. సచివాలయాల్లో ప్రదర్శించిన షెడ్యూల్డ్ కులాల జాబితాలు పూర్తిగా తప్పులు తడకలతో నిండి ఉన్నాయని మాల జనాభాను తగ్గించి చూపించాలన్న కుట్ర పూరితమైన జాబితాను విడుదల చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. హిందూ మాలలను క్రిస్టియన్ మాలలుగా, మాలలను ఇతర ఉప కులాల పేర్లతో అలాగే మాలలను మాదిగలగా వివిధ గ్రామాల్లో చూపించి లిస్టులు ప్రదర్శించారని ఇవి తప్పులు తడకలతో ఉన్నాయని ఈ జనాభా లెక్కల ప్రాతిపదికన చేస్తే మాలలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వ విధి విధానాలతో కుల గణన ప్రభుత్వ అధికారులతో చేపట్టి ఎవరి జనాభా ఎంతో నిర్దిష్టంగా తేల్చాల్సి ఉందని, దాని ద్వారా షెడ్యూల్డ్ కులాల జనాభా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 25 శాతం వరకు పెరుగుదల ఉంటుందని దానికి అనుగుణంగానే ఎస్సీల రిజర్వేషన్లను 25 శాతానికి పెంచాలని ఆయన కోరారు. మాలలను క్రిస్టియన్లుగా చూపించి ఎస్సీ జాబితాలో నుంచి తొలగించాలన్న కుట్రపూరితమైన ఆలోచనలను విడనాడాలని, అదేవిధంగా నూటికి నూరు శాతం మాదిగలు క్రిస్టియన్ ఆచార వ్యవహారాలు కొనసాగిస్తూ ఉంటారు, వారిని మాత్రం ఎస్సీలుగా పరిగణిస్తూ ఉన్నారు. మాదిగలందరూ కూడా హిందూ మాదిగల కాదని క్రిస్టియన్ మాదిగ లేనని ఆయన కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే బ్యాక్ లాగ్ ఉద్యోగాలను తక్షణమే చేపట్టాలని, ఎస్సీలపై జరుగుతున్న దాడులను నిలువురించేలా నిందితులపై చట్టపరమైన చర్యలు వేగంగా చేపట్టేలా ప్రభుత్వానికి తగు సిఫార్సులు చేయాలని డేవిడ్ డిమాండ్ చేశారు. దీనితోపాటు మండలంలోని మాల సంఘ నాయకులు పిల్లి కోటేశ్వరరావు, దాసరి అంజయ్య, పైనం గాంధీ, ఇస్తర్ల శంకర్, పొత్తూరి బాలకృష్ణ, దాసరి రవి, వేమా చిన్న కోటేశ్వరరావు ల తోపాటు అనేకమంది కమిషన్ను కలిసిన వారిలో ఉన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం ముల్లా బాజీ, ముల్లా మన్సూర్, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మీగడ ఓబుల్ రెడ్డి, టిడిపి నాయకులు ప్రారంభించారు. తొలుత టిడిపి నాయకులు కొంతసేపు సరదాగా క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని కోరారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఇటువంటి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, ముల్లా బిచ్చు బాబు, ముల్లా రబ్బాని, విద్యా కమిటీ సభ్యులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర ఖో ఖో సంఘ చైర్మన్ గరటయ్య

**అట్టహాసంగా ఢిల్లీలో ఖోఖో ప్రపంచ కప్**

**పంగులూరులో పోస్టర్ ఆవిష్కరించిన గరటయ్య, సీతారామిరెడ్డి**







పంగులూరు, మేజర్‌న్యూస్: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జనవరి 13-19వ తేదీల మధ్య ఖో ఖో ప్రపంచ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం పంగులూరులోని మాగుంట సుబ్బ రామిరెడ్డి బాచిన నారాయణమ్మ కళాశాల ప్రాంగణంలో ఎస్ఆర్ఆర్ అకాడమీ ఆధ్వర్యంలో తొలి ఖోఖో ప్రపంచ కప్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య ప్రపంచ కప్ పోస్టర్ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ దేశ రాజధానిలో ప్రపంచ కప్ నిర్వహిస్తుండటాన్ని అభినందనీయమని, గ్రామీణ క్రీడ అయిన ఖో ఖో ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుండటం చూసి ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పిడి సీతా రామిరెడ్డి సారధ్యంలో గ్రామస్తుల సహకారంతో ఇదే వేదికపై. ఎన్నో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించామని తెలిపారు. 2008 లో నిర్వహించిన సీనియర్ నేషనల్ ఖో ఖో పోటీలు ద్వారా పంగులూరు ప్రత్యేక స్థానం ఏర్పరచుకుందని అన్నారు. పిడి సీతారామిరెడ్డి వద్ద శిక్షణ తీసుకున్న ఎందరో క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేసి బంగారు పథకాలు సాధించారని అన్నారు. అర్జున అవార్డు గ్రహీత రమణారావు ఖో ఖో పోటీల నిర్వహణ చూసి ఇది పంగులురా బెంగుళూరా అని ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఖో ఖో సంఘ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఖో ఖో ప్రపంచ కప్‌లో టోర్నమెంట్‌లో 21 పురుషుల, 20 మహిళల జట్లు పోటీపడతాయని, మొత్తం 24 దేశాల జట్లు టోర్నమెంట్ కోసం భారత్‌కు వస్తున్నాయని తెలిపారు. అనంతరం పంగులూరు హైస్కూల్ విద్యార్థులచే కోకో ప్రపంచకప్ ర్యాలీని గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), బత్తుల వీరనారాయణ, చిలుకూరి వీరరాఘవయ్య, గుడిపూడి రామారావు, ఐ సుబ్బారావు, పాఠశాల హెచ్ఎం రమాదేవి పలువురు గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవర్గానికి సంబంధించి 16 చెక్కులను మొత్తం రూ.20,89,377లను బాధితులకు అందజేసిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య. థామస్ పేటకు చెందిన మల్లెపోగు అనిత కుమారి రూ.86,814లు గొల్లపాలెంకు చెందిన చుక్కా కృష్ణ రూ.1,77,970లు ఈపురుపాలెంకు చెందిన నల్ల మోలు శ్రీలేఖ రూ.2,33,962లు ఓడరేవుకు చెందిన గరికిన యాకోబు రూ.60వేలు, ఈపురుపాలెంకు చెందిన కుమార్ రాజా రూ.40వేలు, షేక్ బుడే రూ.17,101లు, పి.హాసిని రూ.26,218లు, కట్ట అశ్విని రూ.30వేలు, చిరంజీవి ఏడుకొండలు రూ.49,258లు, చీరాల పాపరాజుతోట కుచెందిన సాంబశివ రావు కొల్లిబోయిన రూ.40,166లు ఈపురుపాలెం వండు శరన్ మణికంఠ రూ.31,377లు, వేటపాలెం యానాదిరావు రూ.3,03,678లు, రామకృష్ణాపురం బాల చంద్రశేఖర్ రూ.1,20,550లు, దేవాంగపురి జితేందర్ కుమార్ రూ.1,20,283లు, పాత చీరాల కె.భవిష్ రెడ్డి లక్ష రూపాయలు, ఈపురుపాలెం అభినవ్ రూ.2,50,000లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియన్ స్టార్ అవార్డు అందుకున్న 'డాక్టర్ మద్దాలి'



చీమకుర్తి, మేజరన్యూస్: ది గ్రీన్ భారత్ వరల్డ్ వైడ్ మ్యాగజైన్ ఢిల్లీకి చెందిన సంస్థ.. పర్యావరణ మిత్ర పురస్కారాలు.. అందజేశారు. చీమకుర్తికి చెందిన డాక్టర్ మద్దాలి మాధవరావు 2024-25 సంవత్సరానికి ఇండియన్‌స్టార్ అవార్డు పర్యావరణ రంగంలో అందుకోవటం జరిగింది. ఈమెరకు ఆ సంస్థ డైరెక్టర్ నీరజా గుప్త తెలియజేశారు. పర్యావరణ రంగం అలాగే సామాజిక సేవ రంగం కళా రంగం లో డాక్టర్ మద్దాలి మాధవరావు చేసిన విశేష కృషికి మార్గదర్శకంగా వారికి పురస్కారం లభించింది డాక్టర్ మద్దాలకి మాధవరావు కు ఇండియన్ స్టార్ అవార్డు 2025 పురస్కారం లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో అరుదైన ఘనతను ఈయన అందుకు న్నారు. ఈ సందర్భంగా ఎల్సీఈఎస్ కళా నిలయం వారు డాక్టర్ మద్దాలి మాధవరావు ఇండియన్ స్టార్ అవార్డు షీల్డ్‌ను అందజేశారు ఈకార్యక్రమంలో విద్యావేత్త సిహెచ్.జోష్ణ. నాట్యగురువు హేమావతి. శివాలయం పూజారి. బాబు అలాగే పౌరాణిక కళాకారులు బెజగం రవికుమార్ మరియు తోట నాగేశ్వరరావు డాక్టర్ గడ్డం కృష్ణయ్య డాక్టర్ పిడుగురాళ్ల శ్రీనివాస్. ఎల్‌సిఈఎస్ కళానిలయం సెక్రటరీ బుచ్చేశ్వర్రావ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాబోవు రోజుల్లో డాక్టర్ పద్మభూషణ్ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు కూడా చేయాలని లక్ష్యంతో డాక్టర్ మద్దాలి మాధవరావు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు అభివందించారు. ఇండియన్ స్టార్ అవార్డు 2025 పురస్కారం డాక్టర్ మద్దాలి మాధవరావుకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాలి మాధవరావు మాట్లాడుతూ. సమాజానికి మనము ఏమి చేస్తున్నామని మంచి భావనతో ప్రతి ఒక్కరు ఉంటే ప్రతి గ్రామ సస్యశ్యామలమవుతుందన్నారు. ఇండియన్ స్టార్ అవార్డు 2025 పురస్కారం తనకు రావటం ఎంతో సంతోషంగా ఉందని ఈ ఏడాది ప్రమాదంలో ఇటువంటి మహోన్నతమైన పురస్కారం తనకు రావటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఇటువంటి పురస్కారాలు పడతాయని అన్నారు అనంతరం ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించి కిరీట దారంతో సత్కరించారు అనంతరం వేదమంత్రల మధ్య ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా బాలకృష్ణమ్మ 12వ వర్ధంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏ.పి.టీ.ఎఫ్ కార్యాలయంలో మార్పు బాలకృష్ణమ్మ 12వ వర్ధంతి సమావేశం జరిగింది. ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు మార్పు బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి వారు ఉపాధ్యాయ లోకానికి చేసిన మేలు గురించి వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ.పి.టీ.ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, మాట్లాడుతూ ఐఆర్, వెంటనే ప్రకటించాలని డిఏలు విడుదల చేయా లని పెండింగ్ బకాయిలు చెల్లించాలాని డిమాండ్ చేశా రు. ఈనెల 11వ తేది నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి మా ర్పు బాలకృష్ణమ్మ స్మారక సభను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. డిటెన్షన్ నాన్ డిటెన్షన్ విధానంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.టీ.ఎఫ్ జిల్లా అదనపు కార్యదర్శి ఎస్.హెచ్. కబీర్, జిల్లా ఉపాధ్యక్షులు టీ.పాండురంగ స్వామి, కార్యదర్శి జి.పాండు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.వెంకటేశ్వర్లు, గిద్ద లూరు మండలం ఏ.పి.టీ.ఎఫ్ గౌరవ అధ్యక్షులు ఎస్.ఖా దర్ వలి, ఏ.పి.టీ.ఎఫ్ అధ్యక్షులు బి.దేవసహా యం, ఏ.పి. టీఎఫ్ నాయకులు ఎస్.కె.నూర్ అహమ్మద్‌లు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి డ్రైవరకు ఆరు నెలలు జైలు శిక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఆరికట్ల రామాంజినేయరెడ్డి కనిగిరిలో ఒక సెల్ టవర్లో ఆపరేటర్‌గా పనిచేస్తూ తన స్వగ్రామం నుండి 2017 మే నెల 24న ఉదయం కనిగిరికి ఎపి 27బిఆర్ 1349 నెంబర్ గల మోటార్ సైకల్‌ను నడుపుకొని వస్తుండగా శ్రీరంగాపురం దగ్గరలో ఎదురుగా వస్తున్న ఎపి ఎస్‌ఆర్‌టిసి చెందిన ఎపి29జెడ్ 2099 నెంబర్ గల బస్సు తగలడంతో అక్కడికక్కడే రామాంజునేయ రెడ్డి మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో మృతుని తండ్రి అరికట్ల గురుస్వామి రెడ్డి కనిగిరి పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్త వలన నా కుమారుడు మరణించాడు అని ఫిర్యాదు చేయగా స్టేషన్ ఎస్ఐ కేసు నమోదు చేసి డ్రైవర్ మానికాల బాలాజీ అను వ్యక్తిని కోర్టుకు హాజరుపరిచారు. విచారణ అనంతరం సోమవారం కనిగిరి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫేస్ట్ క్లాస్ జడ్జి కె.భరత్ చంద్ర నిందుతునికి ఆరు నెలలు జైలు శిక్ష విధుస్తూ మృతుని కుటుంబానికి ఏబై వేలు రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు.

## దివ్యాంగ పింఛన్ల పునః పరిశీలించిన వైద్యబృందం



అద్దంకి, మేజర్‌న్యూస్: దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ లబ్దిపై లబ్ధిదారులను వైద్యబృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఇందులో భాగంగా మం డలం లోని మణికేశ్వరం, కొంగపాడు గ్రామాల్లో సోమవారం పింఛన్ లబ్దిదారుల వైద్యనివేదికలు, వైద్యపరీక్షలు జరిపారు. మైలవరం సామాజిక ఆరోగ్యకేంద్రం ఎముకలు కీళ్ల వైద్యనిపుణులు డాక్టర్ హరిబాబు, గుంటూరు వైద్యకళాశాలకు చెందిన సాధారణ వైద్యనిపుణురాలు డాక్టర్ డయానా, మోదేపల్లి వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీహర్ష, ఎంపీహెచ్ఇఓ అద్దంకి నాగేశ్వరరావు తో కూడిన బృందం స్వీయ పరిశీలన చేశారు. మూడురోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు మణికేశ్వరం, కొంగపాడులో పరిశీలన పూర్తికాగా మిగిలిన గ్రామాల్లో మంగళవారం, అద్దంకి పట్టణంలో బుధవారం దివ్యాంగుల పింఛన్ లబ్దిదారుల్ని పునః పరిశీలన చేయనున్నారు. మంచానికే పరిమితమైన, డయాలసిస్ చేయించుకుంటున్న తదితర సమస్యలతో బాధపడుతున్న31 మంది లబ్దిదారుల్ని ఈ పునః పరిశీలన చేస్తున్నట్లు వైద్యబృందం తెలిపారు. నివేదికను జిల్లా వైద్యాధికారికి అందించనున్నట్లు వెల్లడించారు.

# ఆస్తికోసం తమ్ముడే యముడయ్యాడు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఐదేళ్ల వయసులోనే తల్లి చనిపోతే కన్నతల్లిలాగా దగ్గరుండి అన్ని చేసినా నన్ను ఆస్తి విషయంలో చంపాలని చూస్తున్నారని విజయలక్ష్మి పేర్కొంది. బాపట్ల పట్టణ శివారులోని దరివాద కొత్తపాలెం గ్రామంలో నివాసముంటున్న మరుప్రోలు కనకారెడ్డి భార్య విజయలక్ష్మి సోమవారం అడిషనల్ ఎస్పీ విటలేశ్వరరావును కలసి తన కుటుంబాన్ని కాపాడాలంటూ వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా బయట విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి ఆసోది బావన్నారాయన రెడ్డి వద్ద నుండి తన భర్త మరుప్రోలు కనకారెడ్డి 59 సెంట్లు మెట్ట భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని తెలిపింది. అప్పటినుండి తమ ఆధీనంలోనే భూమి ఉందని తెలిపారు. గత వైకాపా హయాంలో తన తమ్ముడు స్థానిక వైకాపా నాయకులతో కలిసి దుర్బుద్ధితో నరసరావుపేటలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూమి తమదేనంటూ, కత్తులతో ట్రాక్టర్లో జనాలతో వచ్చి తమ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేసి భూమి ఆక్రమించుకున్నాడని అన్నారు. దీనిపై గతంలో అప్పటి తహసిల్దార్ కు అప్పటి పోలీసులకు ఫిర్యాదు చేశానని అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల తమ భూమి కాగితాలతో కలెక్టర్ కు, జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసి, వాస్తవ ధృవీకరణ పత్రాలను చూపానని తెలిపారు. దానిపై జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక విచారణను చేపట్టడం జరిగిందని తెలిపింది. ఈ విచారణ ఈనెల 14వ తేదీ తమ కుటుంబ సభ్యులు హాజరై వాస్తవ కాయితాలు చూపించవలసిన అవసరం ఉందని ఆమె పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి తన తమ్ముడు ఆసోది వెంకటేశ్వర్లు మరికొందరు కలిసి తన కుమారుడు ని కారుతో గుద్దించి, తమ కుటుంబాన్ని హత్య చేయాలని ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేసింది . తమ కుమారుడిని చికిత్స నిమిత్తం బాపట్ల ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించడం జరిగిందని తెలిపింది. ఈనెల 14వ తేదీ జరిగే జాయింట్ కలెక్టర్ విచారణలో తమ కుటుంబం పాల్గొనకుండా ఉండటం కోసమే హత్య చేయాలని చూస్తున్నారని తమ కుటుంబానికి రక్షణ కావాలని కోరుతూ సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. తమకు ఆస్తులు వద్దని తాము బతికుంటే అదే చాలంటూ చేతులెత్తి మొక్కుతుంది. తాను భజన బృందంలో చేరి ఆధ్యాత్మిక చింతనతో కడుపుతున్నానని, తమ కుటుంబాన్ని వదిలి పెట్టాలంటూ వేడుకుంటుంది. ఎస్పి తన కుటుంబానికి రక్షణ కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు విజయలక్ష్మి పేర్కొంది.

## రైతుల అవసరాలకు అనుగుణంగా సాగునీటి సంఘాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వెల్లటూరు డిసి పరిధిలో నున్న ఆయకట్టు రైతుల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా సాగునీటి సంఘాలు పనిచేస్తాయని భట్టిప్రోలు 243 సాగునీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు మరియు వెల్లటూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి వెంకట కరుణ శ్రీనివాసరావు అన్నారు.సోమవారం వెల్లటూరు సెక్షన్ కార్యాలయ ఆవరణలో జరిగిన సాగునీటి సంఘాల తొలి సమావేశానికి వెల్లటూరు సెక్షన్ ఏఈఈ నీలం సువర్చల అధ్యక్షత వహించారు.డి సీ చైర్మన్ మాట్లాడుతూ వెల్లటూరు ఛానల్ సర్ప్లస్ వద్ద శిథిలమైపోయిన వంతెనను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నూతన నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఏటిఎస్ ఛానల్ పూడికతీత పనులు, సర్దుకాలవ, అడ్డదారి కాలువ లలో తూటి కాడ తొలగించుట,కనగాల అప్ ల్యాండ్ ను ఆధునికరించుట, అదేవిధంగా న్యూవేమవరం ఛానల్ పూడిక తీత పనులు, భట్టిప్రోలు బ్రాంచ్ కాల్వకట్టపై జంగిల్ క్లియరెన్స్ చేయడం జరుగుతుందన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్ కు పనులు పూర్తిచేసి,దిగువ చివరి భూముల వరకు సాగునీరు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు కరుణ శ్రీనివాస్ తెలిపారు.సాగునీటి సంఘాల సభ్యులతో సబ్ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ కమిటీ వైస్ చైర్మన్ వెలగపూడి రవి ప్రసాద్,ఇరిగేషన్ డి ఈ ఈ. జి దీన్ దయాళ్,డ్రైనేజీ ఏఈఈ పరుచూరి పూర్ణిమ, సూపరిండెంట్ అనిల్ కుమార్,ఐ సి అసిస్టెంట్ వక్కపట్ల వెంకటేశ్వరరావు తదితర నీటి సంఘాల సభ్యులు,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.అనంతరం డి సి చైర్మన్ ను శాలువాలతో,పూల బొకేలతో అధికారులు ఘనంగా సత్కరించారు.

## పురపాలక సంఘంలో తుది ఓటరు జాబితా విడుదల



అద్దంకి, మేజర్‌న్యూస్:అద్దంకి పురపాలక సంఘం పరిధిలో తుదిఓటరు జాబితాను అధికారులు సోమవారం ప్రకటించారు. గత నెల అక్టోబరు 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించగా, దానిపై అభ్యంతరాలు పరిశీలించిన అనంతరం తుది ఓటరు జాబితాను వెల్లడించారు. మొత్తం 31 పోలింగ్ కేంద్రాల పరిధిలో 91,631 మంది ఓటర్ల పేర్లు నమోదు అయినట్లు వెల్లడించారు. ఇందులో 15,155 మంది పురుషులు, 16,470 మంది మహిళలు, ఆరుగురు థర్డ్ జండర్ ఓట్లు ఉన్నారు. గడిచిన సాధారణ ఎన్నికల సందర్భంగా ఏప్రిల్ 15వ తేదీ తుది ఓటరు జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆప్రకారమే పురపాలక సంఘం పరిధిలోని 31 పోలింగ్ కేంద్రాల్లో లఎన్నికలు నిర్వహించారు. నాటి ఓటరు జాబితా పరిశీలించినట్లయితే పురుషులు 14531,మహిళలు 15817, థర్డ్ జెండర్ ఆరుగురు ఓటర్లున్నారు. మొత్తం 30354 మంది ఓటర్లుండగా ప్రస్తుత ఓటరు జాబితా ప్రకారం 31631 మంది ఉన్నారు.దీంతో గతంలో కంటే ఈసారి అదనంగా 1277 మంది ఓటర్లు అదనంగా నమోదైనట్లయింది. గతంలో కంటే పురుషులు 624, మహిళలుఏ 653 మందిపెరిగారు. ఓటరు జాబితా సమాచారం కోసం పురపాలక సంఘం పట్టణ ప్రణాళికా విభాగం నందు సంప్రదించొచ్చని కమిషనర్ డిరవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళికా విభాగం అధికారిణి లక్ష్మి, మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతికి టీడీపీ నేతలు నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని యర్ర ఓబన పల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మేడగం కాశీ నారాయణరెడ్డి యాక్సిడెంటల్‌గా మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తూర్పు చవటపాలెం నాయుకులు మారం శ్రీనివాసరెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు,బండి వెలిగండ్ల నాయుకులు మారం శ్రీనివాసరెడ్డి, ఆవుల సుబ్బారావు, నవీన్ రెడ్డి తదితరులునివాళ్ళు అర్పించారు. తెలుగు దేశం పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని నాయుకులు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాగా మరో యువకుడి కి తీవ్ర గాయలు అయిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఆగి ఉన్న వరి కోత మిషన్ను మోటార్ సైకిల్ ఢీకొనటంతో యువకుడు మృతిచెందాడు. మరొక యువకుడుకు బలమైన గాయాలు అయ్యాయి. దర్శి మండలం మోటుపల్లి గ్రామం నుంచి ఆకాష్, సుదీర్ ఇద్దరు యువకులు మోటార్ సైకిల్ పై దర్శి వస్తూ ఉండగా రోడ్డుకు ఎడమవైపున మార్జిన్లో వరి కోత మిషన్ పెట్టి ఉంది. మంచు కురవ డం వల్ల దారి కనిపించక మోటార్ సైకిల్ వరి కోత మిషన్‌కు బలంగా ఢీకొట్టినారు. సంఘటనా స్థలంలోనే సుధీర్ మరణించగా, తీవ్రంగా గాయపడిన ఆకాష్‌ను ఈ.యంటి బాలకృష్ణ, పైలట్ నరేష్ 108 అంబులెన్స్ ద్వారా దర్శి గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. ఆకాష్‌ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

## నివేశన స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేసిన బికేఎంయు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇల్లు లేని పేదలకు నివేశన స్థలాలు వ్యవసాయ కూలీలకు వ్యవసాయ భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు బాపట్ల జిల్లా బి కె ఎం యు, సిపిఐ నాయకులు. బాపట్ల పట్టణం శృంగారపురం సీపీఐ జిల్లా కార్యాలయం లో నిర్వహించిన పత్రిక సమావేశం లో బి కె ఎం యు జిల్లా అద్యక్షుడు జెల్డి భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం కొణిదల గ్రామంలో గత 40 సంవత్సరాలు నాడు ఇల్లు లేని ఎస్సీ నిరుపేదలకు నివేశన స్థలాలు ఇచ్చారని ఆనాటి నుండి నేటి వరకు కూడా ఆ గ్రామంలో ఎవరికి భూ పంపిణీ చేయలేదని, నివేశాన స్థలాలు ఇవ్వలేదని వారి పిల్లలు వారి సంతానం అందరూ కూడా అదే ఇంటిలో ఇరుక్కొని జీవనం సాగిస్తున్నారని. ఎస్సీ కాలనీకి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 519లో 3.5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని వాటిని ఇల్లు లేని ఎస్సీ నిరుపేదలకు పంపిణీ చేయాలని అంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కె ఎం యు) నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ఆ గ్రామం లో సర్వే నంబర్ 577 లో 25 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని 56 మంది వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ చెయ్యాచని కానీ బల్లికురవ తహసిల్దార్ కార్యాలయంలో డిటీగా విధులు నిర్వహిస్తున్న అధికారి నిరాకరిస్తున్నారని గతంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఆర్డీవో కి అర్జీ ఈ విషయమై అందిస్తే సానుకూలంగా స్పందించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ భూ పెత్తందారుల దగ్గర మాములు తీసుకొని పేదలకు అన్యాయం చేస్తున్నాడు డిటి అని ధ్వజమెత్తారు. డి టి ని పల్లికురవ నుండి తప్పించకపోతే సిపిఐ బి కే ఎన్ యు తీసుకునే చర్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సోమవారం జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు బల్లికురవ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు నరసింహ, బాపట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు జేబీ శ్రీధర్, సిపిఐ పార్టీ నాయకుడు మామిడి బత్తుల అశోక్ తో కలిసి అర్జీ అందించామని తెలిపారు.

## ఆరేళ్ళ పిల్లలకు ఆధార్ నమోదు తప్పని సరి:కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆరు సంవత్సరాల పిల్లలు ఆధార్ నమోదు చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆధార్ నమోదు విషయంలో సిడిపివోలు కీలకంగా వ్యవహించాలని, పిల్లలను వారి తల్లిదండ్రులు డాక్యుమెంట్స్ సరి చేసుకునేలా చూడాలని సూచించారు. బుధవారం ఆధార్ నమోదు ప్రక్రియను పిల్లలు ఎక్కడైతే తక్కువగా ఉన్నారో అక్కడ మెగా ఆధార్ మేళాను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈవో చిరంజీవి, ఐసిడిఎస్ పిడి సుజన, డిసిపివో దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్స్‌గా సెయింట్ ఆన్స్ జట్లు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఇటీవల ఉమ్మడి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల స్థాయిలో ఈనాడు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో తమ కళాశాలకు చెందిన సీనియర్, జూనియర్ జట్లు విన్నర్స్‌గా నిలిచాయని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జగదీష్‌బాబు మాట్లాడుతూ ఇటీవల గుంటూరు జిల్లా చౌడవరంలోని కళ్ళం హరినాద్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఫైనల్‌మ్యాచ్లో కె.బి.ఆర్ డిగ్రీ కాలేజీ జట్టుపై సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల, జూనియర్ విభాగంలో ఏఎన్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాల జట్లు విజయం సాధించి రీజనల్ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. అనంతరం కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ 15 రోజులుగా జరిగిన ఈ టోర్నమెంట్లో మూడు జిల్లాల నుండి పలు డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ ఇంటర్ కళాశాలలు పాల్గొన్నాయని వీరిలో తమ కళాశాల జట్లు ఫైనల్ వరకు అన్ని మ్యాచ్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గెలుపొందాయని, త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గెలుపొందిన జట్టు సభ్యులను

# పేదల కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలి

### ఎస్. సి, ఎస్. టి కాలనీలలో సి.సి.రోడ్డులు ఏర్పాటుకు నిధులు కేటాయించాలి

### కలెక్టర్‌కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వినతి

దర్శి మేజర్ న్యూస్.నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో రోడ్లు డ్రైన్లు ఉంటే కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ని కోరారు. కలెక్టర్ ఛాంబర్‌లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కలెక్టర్ తమీమ్ అన్సారియా ని మర్యాదపూర్వకంగా కలుసుకొని సమస్యలపై విన్నవించారు. డాక్టర్ లక్ష్మి తో పాటు తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఉన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా దర్శి, దొనకొండ మండలాలలో అనేక ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మరికొన్ని రోడ్లు నిర్మించాల్సి ఉందని వెంటనే సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసేందుకు మహాత్మా



గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లేదా ఇతర నిధుల కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. సంబంధిత అంచనాలను ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేశారని వారు కోరారు. ఆర్ అండ్ బి రోడ్ల లింకులు కూడా గ్రామాలకు కలిసే విధంగా ఉన్న రోడ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కేంద్ర గ్రామీణ శాఖ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కి కూడా దర్శి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వారు వివరించారు. వీటితోపాటు అన్నా క్యాంటీన్ ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా తో డాక్టర్ లక్ష్మి సుదీర్ఘంగా చర్చించారు. ఆయా అభివృద్ధి కార్యక్రమాల ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: జిల్లా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చి అర్జీల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో ఉద్యోగుల కుటుంబాల సభ్యులు హౌస్ హెల్డ్ డేటాలో 1888 మంది నమోదు కాలేదు అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ, పోలీస్ శాఖ, ప్రజాఆరోగ్యశాఖలో 1200 మందిసభ్యులు హౌస్ హెల్డ్ డేటాలో నమోదు కాలేదన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఉద్యోగుల కుటుంబాల సభ్యుల వివరాలను హౌస్ హెల్డ్ సర్వేలో డేటాలో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు.జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద



ఇప్పటి వరకు 46 కోట్ల రూపాయల పనులు మాత్రమే జరిగాయని పనులు వేగవంతం చేసి సంక్రాంతి నాటికి పూర్తి చేయాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. జిల్లాలో పెన్షన్లు పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మోమెంటోలు, ప్రశంసాపత్రాలతో పాటు నగదు పురస్కారం కూడా జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం బాపట్ల కు చెందిన 16 మంది బృందం బధిరులు నెల్లూరులో క్రికెట్ పోటీలు విజేతలు కప్ గెలుసుకున్నందుకు వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విల్లేమ్స్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డ్వామా ప్రాజెక్ట్ పద్మాజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ‘పల్లె పండుగ’లో పనులను త్వరగా పూర్తి చేయాలి







**(మొదటిపేజీ తరువాయి)**

ఎఫ్ఎస్ రాష్ట్ర ఉపాధి హామీ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, అదనపు కమిషనర్ శివ ప్రసాద్, ముఖ్య విజిలెన్స్ అధికారి భవాని హర్ష, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు.ఈ సంవత్సరంలో సరాసరి వేతనం కేవలం 209 రూపాయలు ఉండటం వల్ల దానిని రాబోవు మూడు నెలల్లో 300 రూపాయలు పెంచుకొనుటకు తీసుకోవాల్సిన ప్రణాళికలు, అలాగే ప్రతి గ్రామంలో రాబోయే ఆరు నెలలకు గాను చేపట్టవలసిన పనులను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ ఒక రిపోర్టు ద్వారా ఇవ్వటం జరిగింది. జిల్లా కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్‌లను మీ గ్రామంలో ఏ విధంగా రూ.300లు పెంచుటకు మీ వద్ద ఎటువంటి ప్రణాళికలు ఉన్నావో అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా నందు కొత్తగా వచ్చిన క్షేత్ర సహాయకులకు పథకంపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. కమిషనర్ ఉపాధి హామీ కార్యక్రమంలో అమలుపరుస్తున్న పల్లె పండుగ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



## మాదిరెడ్డిపాలెం సొసైటీ అధ్యక్షులుగా ఎర్రం రెడ్డి నియామకం ఖరారు

పొదిలి, మేజర్‌న్యూస్: మాదిరెడ్డిపాలెం సొసైటీ అధ్యక్షులుగా ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి నియామకం ఖరారైంది. నియామకం ఖరారైన సందర్భంగా టిడిపి నాయకులు టిడిపి యువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి, పాశం నరసింహ రావు పూలమాలేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



## కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాతపరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు సోమవారం ఉదయం 5 గంటల నుండి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించారు. ఆరవ రోజు 600 మంది అభ్యర్థులకు గాను 319 మంది హాజరయ్యి పాల్గొనగా, వీరిలో 233 మంది తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారు. ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ ఈవెంట్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్‌రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.